# :: సుందరకాండ పఠనం – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 08.12.2020 ::

**01.** పల్లవి : రామా రామభద్ర రవివంశ రాఘవ ।
యేమి అరుదిది నీ కింతటి వానికిని ॥ ॥ రామా ॥

**02.** చరణం : నాఁడు రావణు తలలు నఱకిన లావరివి ।
నేఁడు నా పాపములు ఖండించరాదా ।
వాఁడి ప్రతాపముతోఁడి వారిధిగట్టిన నాటి - ।
వాఁడ విట్టె నామనోవార్ధిఁగట్టరాదా ॥ ॥ రామా ॥

**03.** చరణం : తనిసి కుంభకర్ణాది దైత్యుల గెలిచితివి ।
కినిసి నా యింద్రియాల గెలువరాదా ।
యెనసి హరుని విల్లు యెక్కుఁ పెట్టి వంచితివి ।
ఘనము నాదుర్గుణము కడు వంచరాదా ॥ ॥ రామా ॥

**04.** చరణం : సరుస విభీషణుడు శరణంటే గాచితివి ।
గరిమ నే శరణంటే గావరాదా ।
తొరలి శ్రీ వేంకటేశ దొడ్డుగొంచ మెంచనేల ।
యిరవై లోకహితాన కేదైనా నేమీ ॥ ॥ రామా ॥

- - -